జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 12 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11(ప్రజా జ్యోతి): ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు ర్యాలీలు, శోభాయాత్రలు నిషేధమని నిబంధనలు ఉల్లంపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా హెచ్చరించారు. జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ



## తొలివిడత పంచాయతీల్లో ...

# హస్తం హవా

- చతికలపడ్డ బీజేపీ,బిఆర్ఎస్ దూసుకుపోతున్న కాంగ్రెస్
- ఏకగ్రీవాలైన గ్రామాలకు అత్యధిక నిధులు
- మహేశ్వరం అసెంబ్లీ ఇన్ఛార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి



మహేశ్వరం,డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)గ్రామ పంచాయతీ తొలివిడత 4,236 సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక ఊర్లల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించటం సీఎం రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఏకగ్రీవం అయిన 400 పంచాయతీల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచటం గ్రామీణ ప్రజల చైతన్యానికి నిదర్శనమని కె ఎల్ ఆర్ అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోనూ 5 పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థులను చేయటం సంతోషమన్నారు.

7లో..

## ప్రజలసమస్యలే

# నా ప్రాధాన్యం

## - ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను

## - ఎమ్మెల్యే కె. పి. వివేకానంద.



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11(ప్రజా జ్యోతి)ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రతీ రోజు గౌరవ ఎమ్మెల్యే తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటారు.ఈ సందర్భంగా ప్రజలు రహదారులు, డ్రైనేజీ, తాగు నీరు, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర సమస్య లపై తమ వినతిపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి వినతిని శ్రద్ధగా

వివరాలు2లో..

## తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



## దేశానికి ఆణిముత్యాలను అందించిన విద్యా సంస్థ సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సికింద్రాబాద్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) దేశానికి ఎంతో మంది ఆణిము త్యాలను అందించిన విద్యా సంస్థ సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్లోని సెయిం ట్ ఫ్రాన్సిస్ బాలికల హైస్కూల్ 175వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు6లో..



## ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను

**- ఎమ్మెల్యే కె. పి. వివేకానంద.**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11(ప్రజా జ్యోతి)**ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రతీ రోజు గౌరవ ఎమ్మెల్యే తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటారు.ఈ సందర్భంగా ప్రజలు రహదారులు, డ్రైనేజీ, తాగు నీరు, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర సమస్య లపై తమ వినతిపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గారు సంబంధిత శాఖ అధికారులతో తక్షణమే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసంమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,“ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం. ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపించడమే నా బాధ్యత. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాను” అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ నగరంలో ఐటీ శాఖ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి కుతు బ్లాపూర్ నియోజకవర్గం యొక్క సమస్యలు మరియు కొత్తగా ఏర్పాటైనా డివిజన్ లపై మాట్లాడటం జరిగింది..ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాం డు,నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి పాటు తదితరులు పాల్గొన్నారు..

## కేర్ హాస్పిటల్స్‌లో క్లిష్టమైన మెదడు శస్త్ర చికిత్స విజయవంతం



**హైదరాబాద్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** ఖమ్మంకు చెందిన 25 ఏళ్ల యువకుడిలో ఉన్న సంక్లిష్టమ్కెన మెదడు కణితిని కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం విజయవంతంగా తొలగించింది. యువ కుడు కొద్ది రోజులుగా వేగంగా తగ్గిపో తున్న వినికిడి శక్తి, నడకలో అసమతుల్యత వంటి లక్షణాలతో బాధపడుతున్నాడు. ప్రా రంభంలో సాధారణంగా అనిపించిన ఈ సమస్యలు, త్వరగా తీవ్రరూపం దాల్చి అత ని ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టాయి. పరీక్షలలో అతనికి అకౌస్టిక్ ష్వాన్నోమా అనే నిరపాయకరమైన కానీ ప్రమాదకర కణితి ఉన్నట్టు తేలింది. ఇది మెదడు కాండానికి దగ్గరగా ఉండడంతో, చికిత్స ఆలస్యం అయితే ముఖ పక్షవాతం, శాశ్వత వినికిడి నష్టం, ఇంకా ప్రాణాపాయం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హై-రిజల్యూ షన్ ఎంఆర్ఐ ద్వారా సమస్యను ఖచ్చితంగా గుర్తించిన వైద్యబృందం, కుడి రెట్రో మాస్టాయిడ్ సబ్‌ఆక్సిపిటల్ విధానంతో కణితిని పూర్తిగా తొలగించాలని నిర్ణయిం చింది. ఈ క్లిష్ట శస్త్రచికిత్సకు సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్ గంజి నాయకత్వం వహించగా, అనస్థీషియాలజీ, క్రిటికల్ కేర్ హెచ్‌ఓడి డాక్టర్ ఎం.లక్ష్మీ ప్రశాంత్ కుమార్, ఓటీ, వార్డ్ బృందాలు సహకరించారని వెల్లడించారు.

# డివిజన్ల పునర్విభజనలో మార్పులు చెయ్యండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11(ప్రజా జ్యోతి)** జి హెచ్ ఎమ్ సీ డివిజన్ విభజన గంధరగోళంగా ఉందని ఒకే బస్తి లోని కొన్ని గల్లీలు ఒక డివిజన్ కి మరికొన్ని గల్లీలు ఇతర డివిజన్లకు కేటాయించారని, ఒకే ఇంటి నెంబర్ కు వచ్చే క్రమ సంఖ్యలు కూడా ఒక్కొక్క డివిజన్ కి కేటాయించారని, చిరునామాలోని పిన్ కోడ్ ఒక్కటే ఉన్నప్పటికీ ఇతర పిన్ కోడ్ లు ఉన్న డివిజన్లకు కేటాయించారని దీనివల్ల ప్రజలకు గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని కావున పునర్విభజన సందర్భంగా జరిగిన లోటుపాట్లను సరిదిద్ది ఒకే బస్తీలో ఉన్నటువంటి అన్ని గల్లీలను ఒకే డివిజన్లో కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని నేడు గాజుల రామారావు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ అంశం పైన జిహెచ్ఎంసి ప్రధాన కమిషనర్ కూడా కలిసి అభిప్రాయాలను చెప్పి గతంలో జగద్గిరిగుట్ట లో ఉన్నటువంటి మక్దుమ్ నగర్ లోని అన్ని బస్తీలను కలిసి ఉండేలా చూసి డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతామని అన్నారు. అదేవిధంగా గాజులరామారం డివిజన్ కి దూరంగా ఉన్నటువంటి మిథిలా నగర్ ను తొలగించాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి సీనియర్ నాయకులు సుంకిరెడ్డి, వంశీ లు పాల్గొన్నారు.

# పులి మామిడి గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

**- బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంబడి రమేష్**

**- మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి ఉంచండి**



**మహేశ్వరం, డిసెంబర్ 10,(ప్రజా జ్యోతి)** పులిమామిడి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని పులి మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రమేష్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం లోని పులి మామిడి గ్రామ సర్పంచ్ బరిలో బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ఎంబడి రమేష్ ను గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలు మహిళాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎంబడి రమేష్ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఇంటి మనిషిగా వస్తున్నానాని,మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటానాని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని, ఫుల్ మామిడి గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే నాకు ఈ ఒకసారి ఛాన్స్ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఫులి మామిడి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామ సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తూ మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీ సమస్యలనే నా సమస్యలకు భావించి పరిష్కారం చేస్తానని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవరంపల్లిలో ప్రచార జోరు

**- ఉంగరం గుర్తుతో దూసుకెళ్తున్న బచ్చంగారి మనీలా నరహరి రెడ్డి**

**- గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా .. ఆశీర్వదించండి**




**చేవెళ్ల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కుతుంది. ఉంగరం గుర్తుతో బరిలో ఉన్న బచ్చంగారి మనీలా నరహరి రెడ్డి ప్రచారంలో వేగం పెంచి ఇంటింటికి చేరుతూ ఓటర్ల మరణాలు పొందుతున్నారు. మహిళలు యువత వృద్ధులు సహ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆమెతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. గ్రామాభివృద్ధి ద్యేయంగా ప్రజలకు సేవకురాలిగా పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా బచ్చంగారి మనీలా నరహరి రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. గ్రామానికి నిధులు మంజూరు చేయించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దానన్నారు. గ్రామంలో రోడ్లు డ్రైనేజీ విద్యుత్ తాగునీటి పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేశానని ప్రజలు చేసిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. గ్రామంలో మిగిలిపోయిన అభివృద్ధి కొరకు మరోసారి సర్పంచిగా పోటీ చేస్తున్నానని అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ఉంగరం గుర్తు గెలుపు ఖాయమని ప్రజల ఆశీర్వాదాలు మాకే ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం 14వ తేదీన గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు.



# క్రమశిక్షణ గల కార్యకర్తల్లారా కాంగ్రెస్ ను గెలిపించండి

**- పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తే "వేటు' తప్పదు**
**- ఏకగ్రీవమైన సార్లరావులపల్లి సర్పంచ్ కు అభినందనలు**
**- తుక్కుగూడ కార్యాలయంలో సీనియర్లతో బేటీ అయిన**
**- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల విజయానికి హస్తంపార్టీ సేన కృషి చేయాలని మరోసారి స్పష్టం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చేశారు.తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండలం సార్లరావులపల్లి తండా సర్పంచ్ గా ఏకగ్రీవమైన శ్రీను నాయక్ ఆశీస్సులు తీసుకున్నారు. సర్పంచ్ శ్రీను నాయక్, ఇన్చార్జి ముఖేశ్ యాదవ్ ను అభినందించి శాలువాతో సత్కరించారు కిచ్చెన్న.క్రమ శిక్షణ గల సీనియర్ నాయకులు, కార్యకర్తల్లారా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా అభ్యర్థుల విజయానికి కృషి చేయకున్నా... క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కిచ్చెన్నగారు హెచ్చరించారు.మహేశ్వరం, కందుకూరు మండలాల్లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలిచిన అభ్యర్థులు భారీ మేజార్టీ సాధించనున్నారని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి

# ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తాం

**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రంగారెడ్డి కాలనీలలో 35 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సీ.సీ రోడ్ల పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో త్వరలోనే దశలవారీగా ఒకటొకటిగా ప్రతి అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు చిన్న యాదవ్ మరియు రంగారెడ్డి కాలనీ అధ్యక్షులు బొమ్మిడి రంగారెడ్డి,నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ భువనేశ్వరి,తిరుమల రావు,రాజేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,బాలరాజు,మల్లికార్జున్,కోటేశ్వరరావు,శరత్ ,రఘుపతి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# దన్నారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**- దన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**
**- దన్నారం గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించిన**
**- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాన్యెగూడం దివ్యరాణి నర్సింహ్మా**





**మహేశ్వరం, డిసెంబర్ 10,(ప్రజా జ్యోతి)**దన్నారం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాన్యెగూడం దివ్యరాణి నర్సింహ్మా అన్నారు. కందుకూరు మండలం దన్నారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దన్నారం గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి దివ్య నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పని చేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, కాలువలు, తాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దన్నారం గ్రామపంచాయతీ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసకొచ్చే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మంద దివ్య నరసింహ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని దివ్య నరసింహ కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారం చేయడం లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

**ఎస్ బి ఐ మూడు రోజుల మెగా ప్రాపర్టీ షో**

దేశంలోని అతిపెద్ద ఆర్థిక సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి మెగా ప్రాపర్టీ షోను నిర్వహిస్తోంది. నివాస కొనుగోలుదారులకు ఆస్తులను అందుబాటులో ఉంచే లక్ష్యంతో, డిసెంబర్ 19 నుండి 21 వరకు హైటెక్స్‌లోని హాల్ నంబర్ 4లో దీనిని నిర్వహిస్తున్నారు. గురువారం నాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ .రాధాకృష్ణన్, ఇతర అధికారులతో కలిసి ప్రచార ప్రచారాన్ని ప్రారంభించారు. తరువాత, మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గృహ రుణాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్ లీడర్ అని, ఈ ఎక్స్‌పోలో 60 మందికి పైగా డెవలపర్లు తమ వివిధ ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఆసక్తిగల కస్టమర్లు ఎక్స్‌పోలో నివాసాలను కొనుగోలు చేయడం ద్వారా వివిధ తగ్గింపులను పొందవచ్చునని తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజులు, లీగల్ మరియు వాల్యుయేషన్ ఛార్జీలు కూడా మాఫీ చేయబడుతున్నాయి. గృహ రుణ వడ్డీ రేట్లు 7.7% నుండి 8.5% వరకు ఉంటాయి. రుణగ్రహీత యొక్క క్రెడిట్ మరియు ఆస్తి ఆధారంగా వడ్డీ రేట్లు అమలు చేయబడతాయని పేర్కొన్నారు

# కోహెడ గుట్ట వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 11(ప్రజాజ్యోతి)** కోహెడ గుట్ట వద్ద అతి ప్రాచీనమైన హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కొందరు అపరిచిత వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హుక్కా గంజాయి వంటి మత్తు పదార్థాలతో సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తుర్కయంజాల్ మున్సిపల్ భాజపా పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి అన్నారు.గురువారం తుర్కయంజాల్ మున్సిపల్ భాజపా పార్టీ తరపున అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సై మాధవరావుకు వారు ఫిర్యాదు చేశారు.భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లేలా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఆలయ ప్రాంగణంలో భద్రతా చర్యలు పెంచడంతో పాటు పోలీస్ పెట్రోలింగ్ పర్యవేక్షణ క్రమం తప్పకుండా నిర్వహించాలంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తు గెలుపు.. గ్రామ అభివృద్ధికి మలుపు

**- ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**
**- ఉంగరం గుర్తుకే ఓటేసి సర్పంచ్ గా గెలిపించండి**
**- తలారం దుద్దాగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్**

**చేవెళ్ల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి):**తలారం దుద్దాగు గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తలారం దుద్దాగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ అన్నారు. గురువారం తలారం దుద్దాగు గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. ఇంటింటికి వెళ్లి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అవకాశం ఇవ్వాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మీ బిడ్డగా మీలో ఒకడిగా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధి దీపాల త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఉంగరం గుర్తు గెలుపు తలారం దుద్దాగు గ్రామాల అభివృద్ధికి మలుపు అని అన్నారు. డిసెంబర్ 14 వ తేదీన మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.








# మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సునామీ

**- కేసీ తండా, నాగులదోని (ఎన్డీ) తండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతు లభించింది. కేసీ తండా నాగులదోని (ఎన్డీ) తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ అభ్యర్థులు ఝాటోతు స్వరూప రవి నాయక్,అంగోతు అరుణ గోపాల్ నాయక్ విజయాన్ని లక్ష్యంగా చేసుకుని, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. అందుకే గ్రామ పంచాయతీ



ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు.మహేశ్వరం మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుని, కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామనే ధీమా నాకు ఉంది. ఈ విజయం ఖాయం అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పటిష్టమైన బాటలు పడతాయి. కేవలం కాంగ్రెస్ పాలనలోనే తండాలు, గూడేలు ప్రగతి సాధిస్తాయి అని అన్నారు.గ్రామ అభివృద్ధికి చిరునామాగా మారబోయే కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అని కోరారు.గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం! అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంధ్యానాయక్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి ధరావత్ స్వామి నాయక్, రవి నాయక్, వరి కప్పుల శివ ,మూడవత్ రవి నాయక్, కాట్రోత్ శివ నాయక్, రాక్కి, మూడవ సుజాత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సందర్భం**

**ఓల్డ్ బోయిన్ పల్లి ఫ్రెండ్స్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు**

**బోయిన్ పల్లి, డిసెంబర్ 11.(ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో బోయిన్ పల్లి పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు.కార్పొరేటర్ ముద్దం బోయిన్ పల్లి పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ చర్చిలో కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని ఆరంభించారు. క్రిస్మస్ సందర్భంగా డివిజన్‌లోని 60 మంది పాస్టర్లు, పాస్టర్ అమ్మలకు ఆయన సొంత నిధులతో నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం 150 మందికి ప్రత్యేక విందు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, వారికి తోడుగా కార్పొరేటర్ స్వయంగా భోజనం చేసి ఆనందంగా గడిపారు.కార్యక్రమంలో అధ్యక్షులు బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ శీలం, చైర్మన్ సుధాకర్ దయాది, వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ అందే, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ కుమార్, జనరల్ సెక్రెటరీ వసంత్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కవిత, బీ.శాంసన్, కోశాధికారి దాస్, వి.జయరాజ్, నెహెమయ్య, సీనియర్ జర్నలిస్ట్ పెంటయ్యా, కాలనీవాసులు రాములు,కృష్ణ, చందర్ గౌడ్, బుర్ర యాదగిరి, శ్యామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# రెండో వార్డు సభ్యుడి గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా

**- రెండో వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తా**

**- 2వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన**

**- రెండవ వార్డు అభ్యర్థి గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్**



**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)** రెండో వార్డు సభ్యుడి గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని రెండవ వార్డు అభ్యర్థి గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ అన్నారు.మహేశ్వరం గ్రామ పంచాయతీలోని రెండవ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహేశ్వరం గ్రామపంచాయతీ రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గద్దకూటి మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, కాలువలు, తాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆదర్శవంతమైన వార్డును తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే రెండవ వార్డు అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మహేందర్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి పై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.



## బంగారు మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, డిసెంబర్11 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ హస్మత్‌పేట్ వడ్డెర బస్తిలో బంగారి మైసమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవాన్ని భక్తిపూర్వకంగా గురువారం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని అమ్మవారికి అభిషేకం చేసి, దర్శనం చేసుకున్నారు.డివిజన్ అభివృద్ధి కోసం అన్ని బస్తీల అభ్యర్థనలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, కుమ్మరి బాలరాజ్, ఆలయ కమిటీ సభ్యులు మట్టి శ్రీనివాస్, మల్లేష్, గోపాల్, కుమార్, నాగే ష్, మురళి, ఎం.కుమార్ బస్తి వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

**- పడిపూజ లో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్ పల్లి, డిసెంబర్ 11.(ప్రజాజ్యోతి):**బోయిన్ పల్లి 119 డివిజన్ బృందావన్ కాలనీలో కన్య స్వామి శివ వారి బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజ భవ్యంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గురు స్వామి, సునీల్ కన్య స్వామి, సత్యనారాయణ రాజు, వీరేష్ ముదిరాజ్, సాయి ముది రాజ్, ప్రసాద్, హబీబ్ రాజా అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

వరికుప్పల దీప్తి నీట్ లో ప్రతిభ

## దీప్తి ని సన్మానించిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, డిసెంబర్ (ప్రజా వాయిస్):** సికింద్రాబాద్ మనికేశ్వర్ నగర్ చెందిన వరికుప్పల భూపాల్ సరిత దంపతుల కుమార్తె వరికుప్పల దీప్తి ఆల్ ఇండి యా నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి, తెలంగాణలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకొని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. సాధారణ కుటుంబానికి చెందిన దీప్తి నమోదు చేసిన ఈ విజయంతో ప్రాంతం మొత్తం సంబరాల్లో మునిగిపో యింది.ఈ సందర్భంగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ప్రత్యేకం గా దీప్తిని, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో తెలం గాణ యువత ప్రతిభను ప్రతీసారి ప్రోత్సహించే పద్మారావు దీప్తి సాధించిన ఈ విజయాన్ని రాష్ట్ర యువతకు ఆదర్శంగా నిలిచే ఘనతగా అభివర్ణించారు.సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు“పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు కష్టపడి చదివితే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా సాధించగలరని దీప్తి నిరూపించింది. భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా మారి పేద ప్రజలకు సేవ చెసి ఒక ఆదర్శ డాక్టర్గా నిలవాలని ఆయన సూచించారు . నీ ప్రయాణం ఇంకా గొప్పగా వెలుగులు నింపాలి అని ఆశీర్వచనాలు అందించారు. దీప్తి తల్లిదండ్రులు ఈ విజ యానికి కారణమైన గురువులు, కుటుంబసభ్యులు, స్థానికుల ప్రోత్సాహాన్ని గుర్తుచే సుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కుమారి దీప్తి మాట్లాడుతూతన లక్ష్యం ఎప్పటినుంచో డాక్టర్ అవ్వడమేనని, భవిష్యత్తులో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు అందుబాటు సేవలు అందించడం ప్రధాన ధ్యేయమని చెప్పింది.సన్మాన కార్యక్రవ ంలో స్థానిక నాయకులు, పెద్దలు, కుటుంబ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వరికుప్పల దీప్తి విజయంతో మణిక్వేర్ నగర్ సికింద్రాబాద్ ప్రాంతాలు మరోసారి ప్రతిభకు చిరునామాలుగా నిలిచాయి.

# క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయి

### సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ



**రాజేంద్రనగర్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** క్రికెట్ లాంటి క్రీడలో నిత్యం యువత ఆడడం వల్ల మానసిక ఉత్సాహం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని దేహదారుల తిరుగుతుందని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ అన్నారు. సిపిఐ శత వారోత్సవాల సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పిఎస్ కె టీం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరుగుతున్న సెమీఫైనల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని మొదటి బంతిని బ్యాటుతో ఆడి సెమీఫైనల్ క్రికెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ దేశంలో ఆదరణ కలిగిన క్రీడ అని ప్రతి గ్రామంలో క్రికెట్ మైదానం ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చైతన్యమైన యువత క్రీడలలో నైపుణ్యం సాధిస్తారని, దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండల కేంద్రాలలో ముఖ్యమైన గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఐ 100 సంవత్సరాల శతవారోత్సవాలను దేశ వాపితంగా నిర్వహిస్తున్నారు. కానీ రంగారెడ్డి జిల్లాలో క్రికెట్ క్రీడను నిర్వహిం చే రాష్ట్రంలో ఒక కొత్త వాతావరణాన్ని నెలకొల్పినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ అంతర్జాతీయ వేదికలలో ఎన్నో అద్భుతమైన ఉపన్యాసాలు కార్యక్రమాలు నిర్వహించిన త్యాగశీలి అని ఆయన జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషం కలిగించిందని అన్నారు. క్రికెట్ సెమీఫైనల్ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, క్రికెట్ ఆర్గనైజర్లు మహమ్మద్ ఇంతియాజ్, 2 క్రికెట్ జట్ల కెప్టెన్లు మొహమ్మద్ మక్బూల్ బేగ్ మహమ్మద్ సోహెల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బ్రూక్ బాండ్ కాలనీ సమస్యలపై కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదాను కలిసిన కాలనీ సంఘం

### - భానుక నర్మదాకు వినతిపత్రం అందజేసిన బ్రూక్ బాండ్ కాలనీ వాసులు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** బ్రూక్ బాండ్ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజ్ సమస్యపై చర్చించేందుకు గురువారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మదా మల్లికార్జున ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు డ్రైనేజ్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలియజేశారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని బానుక నర్మదా హామీ ఇచ్చార ు. కార్యక్రమంలో బ్రూక్ బాండ్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రావు, కార్యదర్శి శశిధర్, కోశాధికారి రమేష్, సభ్యులు మహేష్ కుమార్, యువనాచారి, సంతోష్, చింతన్ సోలంకి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ 5 వ వార్డు సభ్యులు గెలిపించండి అభివృద్ధి చేస్తా

### - వార్డు సభ్యుల అభ్యర్థి తమ్మలి మాధవి భరత్



**మొయినాబాద్ :డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని శ్రీరా మ్ నగర్ 5 వ వార్డు సభ్యులు అభ్య ర్థి త మ్మలి మాధవి భరత్ వార్డు ఓటర్లను వేడుకున్నారు, గురువారం ఎన్నికల ప్రచ ారం భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సంద ర్భంగా భరత్ మాట్లాడుతూ... ఈ నెల 14 న ఆదివారం జరిగే ఎన్నికలలో గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, శ్రీరామ్ నగర్ 5 వ వా ర్డు అభివృ ద్ధికి, నిరంతనం కృషి చేస్తానని ఓటర్లకు తెలియజేశారు,

# శంషాబాద్ లో ముగిసిన పంచాయతీ ఎన్నికలు పోలింగ్

- ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ నరేందర్ రెడ్డి
- పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు
- ఉదయం నుండి ఓటు వేయడానికి బార్లు తీరిన ఓటర్లు
- ఓటర్లను తీసుకువచ్చి ఓటు వేయించిన రాజకీయ నాయకులు
- స్వల్ప ఉద్రిక్తత మధ్య ముగిసిన పోలింగ్





**రాజేంద్రనగర్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో ఖమ్మం జిల్లా ఉన్న 21 గ్రామపంచాయతీలో గాను 190 వార్డు సభ్యుల పోలింగ్ భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. ఎన్నికలలో వార్డు సభ్యులుగా సర్పంచులుగా నిలబడ్డ అభ్యర్థులు స్వయంగా ఓటర్లను ఇంటికెళ్లి ఓటు వేయడానికి తీసుకొచ్చి ఓటు వేయించారు. శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి నీరటీ తన్వీరాజ్ దంపతులు,నర్కుడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ తమ ఓటు హక్కును నర్కుడలో వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, బిజెపి సర్పంచ్ అభ్యర్థి నానవాల కుమార్ యాదవ్ తమ ఓటు హక్కును నర్కుడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకున్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తన ఓటు హక్కును పాలమాకులలోని ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకున్నారు. మండలంలోని పాలమాకుల, పెద్ద షాపూర్, పెద్ద తుప్పర,నర్కుడ, మల్కారం గ్రామంలో పోలింగ్ టైం ముగిసిన పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లను పోలింగ్ అధికారులు ఓటు వేయించారు. వద్ద శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు ఎటు 100 కిలోమీటర్ల మీద ఆంక్షలు విధించారు. ఇలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# చరిత్ర కలిగిన మంఖల్ నే జిహెచ్ఎంసి 67వ డివిజన్ పేరు ప్రకటించాలి

- జిహెచ్ఎంసి తుక్కుగూడ కమిషనర్ వాణి రెడ్డి
- హైదరాబాద్ జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన
- మంఖల్ గ్రామ కాంగ్రెస్ బీజేపీ పార్టీ నాయకులు





**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)** చరిత్ర కలిగిన మంఖల్ నే జిహెచ్ఎంసి 67వ డివిజన్ పేరు ప్రకటించాలని జిహెచ్ఎంసి తుక్కుగూడ కమిషనర్ వాణి రెడ్డి,హైదరాబాద్ జిహెచ్ఎంసి కమిషనర్ కు మంఖల్ గ్రామ కాంగ్రెస్ బీజేపీ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మంఖాల్ గ్రామ పంచాయతీకి ముఖ్యమైన చారిత్రక సాంస్కృతిక గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం 12,000 ఎకరాలకు పైగా రెవెన్యూ భూమిని కలిగి ఉంది, ఇది చారిత్రాత్మకంగా మంఖాల్ కింద నమోదు చేయబడింది. ఇంకా, 100 సంవత్సరాలకు పైగా జరుపుకునే ప్రధాన సాంస్కృతిక కార్యక్రమం అయిన మహంకాళి బోనాల పండుగను సాంప్రదాయకంగా ఇమ్మాంగూడ, తుక్కుగూడ, హర్షగూడ, బాసగూడ మరియు జండామరి గ్రామాలు మంఖాల్ "బ్యానర్ కింద సంయుక్తంగా నిర్వహిస్తారు. ఈ దీర్ఘకాల చారిత్రక వారసత్వం మరియు సాంస్కృతిక ఐక్యతను దృష్టిలో ఉంచుకుని, 67వ డివిజన్‌కు సంబంధించిన అన్ని సంబంధిత రికార్డులు, మ్యాప్‌లు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేలలో "మంఖల్" అనే సరైన పేరును కలిగి ఉందని చారిత్రాత్మకంగా ఖచ్చితమైన పేరును పునరుద్ధరించడంలో ప్రాంతం యొక్క సాంస్కృతిక గుర్తింపును కాపాడడంలో మీ సత్వర చర్యను కోవాలనికోవాలని కోరారు. ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కె ఎల్ ఆర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మంఖల్ గ్రామస్తులు, ఏఎంసి డైరెక్టర్ శివగాళ్ళ యాదయ్య, కప్పల సుందరయ్య మాజీ ఉప్పసార్పంచ్,బాకీ సాల్మన్ ఇందిరామా కమిటీ మెంబర్,కప్పల రాజు ఎస్సి సేల్ అధ్యక్షులు, శివగాళ్ళ రాందాస్ ప్రెస్ బూడిద శ్రీకర్ గౌడ్,తొండిపల్లి గిరి 8వ వార్డు అధ్యక్షులు,బరిగాళ్ల నర్సింహా,బాకీ రాజకుమార్ తుక్కుగూడ మున్సిపాలిటీ, కప్పల కరుణాకర్, కామొల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బీఎస్ వెంకట్రావు గారి 126వ జయంతి



**బన్సీలాల్ పేట్, డిసెంబర్ 11 :** బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సేవకుడు, హైద్రాబాద్ అంబేద్కర్ గా ఖ్యాతి గాంచిన మహనీయుడు, నిజాం ప్రభుత్వంలో చివరి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన స్వర్గీయ బీఎస్ వెంకట్రావు అని సాయిబాబా ఆలయం మాజీ అధ్యక్షుడు మంచాల గోపి అన్నారు. హైద్రాబాద్ అంబేద్కర్ స్వర్గీయ బీఎస్. వెంకట్రావు 126వ జయంతి సందర్భంగా గురువారం బోయిగూడలోని వెంకట్రావు, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అప్పట్లోనే ఆయన నిరుపేద దళిత విద్యార్థులకు నిజాం ప్రభుత్వం ద్వారా స్కాలర్ షిప్ లను ఇప్పించారని ఆయన అన్నారు. అందుకోసం తన స్వంత ఆస్తులను కూడా విక్రయించిన మహనీయుడని కొనియాడారు. బోయిగూడలోని కీస్ బ్లాక్స్ లో, అల్వాల్ లోని వెంకటాపురం ప్రాంతంలో ఎందరో పేదలకు ఆయన ఇంటి స్థలాలను ఇప్పించారని, ఇండ్లు కూడా నిర్మించి ఇచ్చారని చెప్పారు. అలాంటి గొప్ప దళిత నాయకుడి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ వెంకట్రావు కుమారుడు బీవీ. చంద్రమోహన్, స్థానిక నాయకులు గుంటి సత్యనారాయణ, ఓ.రాజు, కొండ శంకర్, అంజి రెడ్డి, రాజకుమార్, కుమార్ యాదవ్, సత్యదేవ్, థామస్, ప్రమోద్ పాల్గొన్నారు.

# దేశానికి ఆణిముత్యాలను అందించిన విద్యా సంస్థ సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**సికింద్రాబాద్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** దేశానికి ఎంతో మంది ఆణిముత్యాలను అందించిన విద్యా సంస్థ సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్లోని సెయింట్ ఫ్రాన్సిస్ బాలికల హైస్కూల్ 175వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాలికల విద్యకు 175 ఏళ్ల నుంచి అంకితభావంతో ఈ విద్యా సంస్థ పనిచేస్తూ అనేక రంగాల్లో దేశానికి సేవ చేసేందుకు అందించిందని కొనియాడారు. ఈ విద్యా సంస్థ ప్రేమ, చైతన్యానికి చిహ్నంగా తరతరాలుగా స్పూర్తిదాయమైన ఎన్నో మైలు రాళ్లను దాట ుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. ఎంతో మంది ఐఏఎస్, ఐసీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, సమాజ సేవకులు ఈ విద్యా సంస్థ నుంచి మట్టిలోని ఆణిముత్యాల పుట్టుకుని వచ్చారని అన్నారు. కేవలం 30 మంది విద్యార్థులతో మొదలైన విద్యా సంస్థ ఇప్పుడు 2500 విద్యార్థినులు, 112 మంది ఉపాధ్యాయినీలతో దినదిన ాభివృద్ధి చెందిందన్నారు. ద్వేషాన్ని ద్వేషంతో, చెడును చెడుతోనే జయించలేమని వీటన్నిటినీ ప్రేమతోనే జయిస్తామని గుర్తుంచుకోవాలని అన్నారు. నేటి విదా ్యర్థులకు కూడా ఉత్తమ పౌరులుగా దేశానికి ఉపయోగడే వారిగా తయారు చేయాలని సూచించారు. విద్యార్థులను చూస్తుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని తాను కూడా 5వ తరగతి చదివే సమయంలో పునీత ఫ్రాన్సిస్ ప్రార్థన అయిన శాంతి కోసం చేసే ప్రార్థన నేర్చుకున్నానని చెప్పారు. ఈ సందర ్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అనిత రామచంద్రన్, పాఠశాల సుపీరియర్ డాక్టర్ రెవరెండ్







ఆల్ఫోన్సా వటోలి. ప్రధానోపాధ్యాయురాలు కెవరెండ్ గ్రేసీ మెండోన్స్, కౌన్సిలర్ రెవరెండ అన్సిల్లా లోట్రిక్స్, కరస్పాండెంట్ రెవరెండ్ గ్రేస్ జెసింతా డిసిల్వా తోపాటు పాఠశాల ఉపాధ్యాయురాలు, సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం 14 వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**- వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి**
**- వార్డు సంక్షేమ అభివృద్దే నా లక్ష్యం**
**- స్టూల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి**
**14 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ల చందు**



**మహేశ్వరం, డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం 14 వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మహేశ్వరం 14 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ల చందు అన్నారు.మహేశ్వరం గ్రామ పంచాయతీలోని 14 వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహేశ్వరం గ్రామపంచా యతీ 14 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ల చందు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆదర్శవంతమైన వార్డును తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే 14 వార్డు అభివృద్ధి బాటలో నడిపి ంచడానికి నా వంతు కృషి చేస్తానని పుట్లగారి చందు అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తు పై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల యూత్ అధ్యక్షుడు స్వర్ణ గంటి ఆకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తొలివిడత పంచాయతీల్లో హస్తం హవా

**- చతికలపడ్డ బీజేపీ,బిఆర్ఎస్ దూసుకుపోతున్న కాంగ్రెస్**
**- ఏకగ్రీవాలైన గ్రామాలకు అత్యధిక నిధులు**
**- మహేశ్వరం అసెంబ్లీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**ంమహేశ్వరం,డిసెంబర్ 11,(ప్రజా జ్యోతి)**గ్రామ పంచాయతీ తొలివిడత 4,236 సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక ఊర్లల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించటం సీఎం రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఏకగ్రీవం అయిన 400 పంచాయతీల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచటం గ్రామీణ ప్రజల చైతన్యానికి నిదర్శనమని కె ఎల్ ఆర్ అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోనూ 5 పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థులను చేయటం సంతోషమన్నారు.

**బీజేపీ, బి ఆర్ ఎస్ అడ్రస్ గల్లంతు ఖాయం**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అప్రహాతీత విజయం సాధిస్తున్న కాంగ్రెస్ సర్పంచులు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఎన్నికల తీర్పుతో భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ కనుమరుగు కావటం ఖాయమని లక్ష్మారెడ్డి అన్నారు.
మహేశ్వరం, కందుకూరు మండలాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ తరుపున నిలబడిన అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని కిచ్చెన్న ధీమా వ్యక్తం చేశారు.

# కంటోన్మెంట్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**బోయిన్ పల్లి, డిసెంబర్ 11. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భనుకా నర్మదా చాంబర్ లో ఎమ్మెల్సీ వ ల్కా కొమురయ్యకు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు జాయింట్ సిఈఓను కలిసి కంటోన్మెంట్ పరిధిలోని కొన్ని ముఖ్యమైన సమస్యలపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు.

# కనకమామిడి గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి

**- సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల అంజమ్మ ప్రభాకర్ రెడ్డి**

**- కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**



**మొయినాబాద్ :డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి)** డిసెంబర్ 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి సేవ చేసే అవకాశం ఒకసారి ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కనక మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల అంజమ్మ ప్రభాకర్ రెడ్డి, ప్రజలకు విజ్ఞప్తి చేశారు, గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... కనకమామిడి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు, గ్రామ సేవకుడిగా ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు ఆశీర్వదించిచాలని కనక మామిడి గ్రామ ప్రజలను కోరారు,

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం

**- ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎంపీడీవో అపర్ణ**




**చేవెళ్ల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచార వాహనాన్ని ఎంపీడీవో అపర్ణ ప్రారంభించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అన్నారు. బాల్య వివాహాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికకు, 21 సంవత్సరాల లోపు బాలుడికి వివాహం చేస్తే బాల్య వివాహం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ మరియు అంగన్వాడీ సూపర్వైజర్ పారిజాత, సృజన , అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు నిత్య అన్నదానం నేడు అయ్యప్ప రథయాత్ర

### - రాయల్ ఎన్క్లేవ్ అయ్యప్ప శబరీ తీర్థక్షేత్రంలో భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప స్వాములు



**బోయినపల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):**సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని రాయల్ ఎన్క్లేవ్‌లో నిర్మాణంలో కొనసాగుతున్న అయ్యప్ప శబరీ తీర్థక్షేత్రం ఆలయంలో భక్తుల కోసం ప్రతిరోజూ నిత్య అన్నదానం నిర్వహించడం విశేషం. కార్తీకమాసం ప్రారంభానికి ముందే పెద్ద సంఖ్యలో భక్తులు అయ్యప్ప మాల ధరించగా, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గత ఐదేళ్లుగా గురుస్వామి కపి ల్ బారాబరీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ సేవ నిరంతరంగా కొనసాగుతోంది.ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాలధారులైన అయ్యప్ప భక్తులకు భిక్షను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్ర ం ఆలయం నుండి భారీగా అయ్యప్ప స్వాముల రథయాత్ర నిర్వహించనున్నట్లు గురుస్వామి కపిల్ బారాబరీ తెలిపారు.అయ్యప్ప భక్తులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో రథయాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అలాగే, ఆలయ నిర్మాణానికి హిందూ సమాజం సహాయం, సహకారాలు అం దించాలని పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 11.(ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్ప స్వామి మండపాల వద్ద పూజలు చేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు.

# బొల్లారం లో 25వ అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా

### - గురుస్వామి నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణం

### - పూజలో పాల్గొన్న జంపన్ ప్రతాప్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):** బొల్లారం ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నడుమ గురుస్వామి నాగే ష్ యాదవ్ ఆధ్వర్యంలో 25వ అయ్యప్ప మహా పడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. 18 మెట్ల పడి పూజలో భాగంగా గణపతి పూజ, అష్టో త్తరాలు, పంచావ మృతాల నివేదన శాస్త్రోక్తంగా నిర్వ హించాం ి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంట ోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, లోక్నాధ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు.మండల రోజులు కఠిన దీక్ష చేసి ఇరుముడి ధరించి శబరి మల అయ్యప్ప స్వామిని దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేరుతాయని జంపన ప్ర తాప్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ మహా పూజలో గురు స్వాములు, కన్నె కత్తి స్వాములు, గదా గంట స్వాములు, పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి







**తలకొండపల్లి డిసెంబరు11 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని,గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.మండలంలో తలకొండపల్లి గ్రామంతో పాటు చెన్నారం,పాతకోట తండా,పడవ ుటి తండా,చుక్కాపూర్,గట్టుఇప్పలపల్లి,పెద్దూర్ తండా,దేవుని పడకల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఎమ్మెల్యే గురువారం మద్దతు తెలిపారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అవంచ నరసింహ రెడ్డికి మద్దతు తెలుపుతూ.. ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ....గ్రామాల అభివృద్ధి,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఓటు వేయాలని,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుందన్నారు.మద్యం,డబ్బులకు ఆశపడి గ్రామాన్ని ఆగం చేసుకోవద్దని,పని చేసే వారినే ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు కొనసాగుతుందని,రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ,9రోజుల్లో 9వేల కోట్ల పెట్టుబడి సాయం,సన్న వడ్లకు రూ.500 రూపాయల బోనస్,ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు వంటి కీలక పథకాలను గుర్తుచేశారు.ప్రజలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,డైరెక్టర్లు అంజయ్య గుప్త,అజీమ్,నాయకులు యాదగిరి,గణేష్ కాంగ్రెస్ పార్టీ యువకులు,నాయకులు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం

### - ప్రజల విశ్వాసానికి నిదర్శనం...తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) :**పంచాయతీ ఎన్నికల 2025 తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90% కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం, కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు గొల్ల జాన్ తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు.గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని గొల్ల జాన్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి నినాదానికి ప్రజలు పట్టం కట్టారని, సర్ప ంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి ప్రతీక," అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం ఆయన వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్ట ంగా కనిపించిందని అన్నారు. గ్రామీ ుణ ప్రజలు అభివృద్ధి సంక్షేమాన్ని కేంద్రంగా పెట ్టకొని నిర్ణయాలు తీసుకోవడం, నూతన తెలంగాణ రాజకీయ సంస్కృతికి సంకే తమని అభిప్రాయపడ్డారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని, గ్రా మీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గొల్ల జాన్ హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలి విడత ఫలితాలు, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకమని ఆయన ధృవీకరించారు.

# బాకారం జాగీర్ 4 వ వార్డు సభ్యులు గెలిపించండి అభివృద్ధి చేస్తా

### - వార్డు సభ్యుల అభ్యర్థి బంది అనిల్ ముదిరాజ్

**మొయినాబాద్ :డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని బాకారం 4 వ వార్డు సభ్యులు అభ్యర్థి బంది అనిల్ ముదిరాజ్ వార్డు ఓటర్లను వేడుకున్నారు, గురువారం ఎన్నికల ప్రచారం భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి స్టూల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఈ నెల 14 న ఆదివారం జరిగే ఎన్నికలలో గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు, బాకారం 4 వ వార్డు అభివృద్ధికి, నిరంతనం కృషి చేస్తానని ఓటర్లకు తెలియజేశారు





# రోడ్డు భద్రతపై బోయిన్‌పల్లి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సిగ్నల్ వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం

## - హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ

**బోయిన్ పల్లి, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సీ. సజ్జనార్ పర్యవేక్షణలో, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. జోఎల్ డేవిస్, డీసీపీ రాహుల్ హెగ్డే బి.కె., అదనపు డీసీపీ సి. వెనుగోపాల్ రెడ్డి సమన్వయంతో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సిగ్నల్ మరియు బోయిన్‌పల్లి జంక్షన్ వద్ద రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

డాక్టర్ గురవ రెడ్డి (ఎండి, కిమ్స్%–%సన్‌షైన్ హాస్పిటల్స్) నేతృత్వంలోని సర్వేజన ఫౌండేషన్ సిఎస్ఆర్ కార్యక్రమం భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం, ప్రమాదకర డ్రైవింగ్ అలవాట్లను తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులుకార్యక్రమంలోజి. శంకర్ రాజు, ఏసీపీ (ట్రాఫిక్ నార్త్‌జోన్)జి. జానకిరాములు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్ఐలు: ఎస్. శివరాజ్, ఎ. అశోక్ రెడ్డి,బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది.ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

యమధర్మరాజు వేషధారణలో అవగాహన ప్రదర్శన

యమధర్మరాజు వేషధారణలో కళాకారుడితో ప్రత్యేక ఇంటరాక్టివ్ అవగాహన ప్రదర్శన రూపొందించారు. ఇందులో.ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత.హెల్మెట్ వినియోగం.సీట్‌బెల్ట్ ధారణ.స్టాప్‌లైన్ క్రమపాటర్యాష్ డ్రైవింగ్ ప్రమాదాలువంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.నియమాలు పాటించిన వారికి అభినందనలుట్రాఫిక్ నియమాలను పాటించిన పౌరులకు గుర్తింపుగా పోలీసులు 5–స్టార్ చాక్లెట్లు, రోజా పువ్వులు అందించి అభినందించారు.ఉల్లంఘనలపై అమలు చర్యలుకార్యక్రమంతో పాటు క్రింద పేర్కొన్న ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు విధించారు:

# సర్పంచ్ అభ్యర్థిగా కోర్డుటి యశోద రత్నం ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**మొయినాబాద్ :డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కోర్డుటి యశోద రత్నంను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి విజ్ఞప్తి చేస్తున్నారు. మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థిగా కోర్డుటి యశోద రత్నంను గ్రామంలోని మహిళలు నాయకులు యువకులతో కలిసి పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నా బలం బలగం మీరేనని నిరంతరం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గ్రామంలో సమస్యలు లేకుండా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే పాలకులుగా కాకుండా సేవకునిగా పనిచేస్తారని తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇందుకు ప్రజలందరూ సహకరించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని కోరుతున్నానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే నా గెలుపుకు నిదర్శనమని అన్నారు. గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేసి మండలంతో పాటు జిల్లా రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11(ప్రజా జ్యోతి):** ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు ర్యాలీలు, శోభాయాత్రలు నిషేధమని నిబంధనలు ఉల్లంపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా హెచ్చరించారు. జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎమ్ సిసి కొనసాగుతున్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని నియమాలను అతిక్రమించే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు..ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.




# నాగిరెడ్డి గూడ డోర్ టు డోర్ ప్రచారం కీసరి పద్మ సంజీవరెడ్డి

**ఆశీర్వదించండి... మీకు అండగా ఉంటా**
**- కత్తెర గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించండి.**
**- నాగిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కీసరి పద్మ సంజీవరెడ్డి**





**మొయినాబాద్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి )**ఈ నెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో, కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా ఆశీర్వందించి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి కీసరి పద్మ సంజీవరెడ్డి కోరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సర్పంచ్ గా గెలిపించి ప్రజా సేవ చేసే భాగ్యం మరోమారు కల్పించాలని ఓటర్లను కోరుకున్నారు. అవకాశం ఇస్తే గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామ అభివృద్ధిపై పలు హామీలను వెల్లడించారు. గ్రామంలో సీసీ రోడ్డులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, హైమాక్స్ లైట్లు ఏర్పాటుకి “కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతానని తెలిపారు. ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## హైకోర్టు తీర్పు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**- మెతుకు ఆనంద్**



**వికారాబాద్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు హైకోర్టు గట్టి బ్రేక్ వేసింది. ‘అఖండ 2’ చిత్రానికి సంబంధించి అదనపు షోలు, టికెట్ రేట్ల పెంపు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను తెలంగాణ హైకోర్టు గురువా రం తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. దీంతో పెంచిన రేట్లపై, అదనపు ప్రీమియర్ షోలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమల్లోకి రాని పరిస్థితి ఏర్పడింది. ఈ నేప థ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రజల ముందే అదనపు షోలు, టికెట్ ధరల పెంపు ఉండబోవని చెప్పి%ఔ% అనంతరం జీవోలు జారీచేయడం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రజలకు ఇచ్చిన మాటకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని రాజకీయ వర్గాలు గుర్తుచేస్తు ఒడ టం గమనార్హం. హైకోర్టు తాజా తీర్పుతో ప్రభుత్వ నిర్ణయాలపై కొత్త ప్రశ్నలు తలెత్తాయని, ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలని, భవిష్యత్‌లో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు.